

# నవభూమి

# హైదరాబాద్

23 జూన్ ,2025 సోమవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


## నాన్ టాక్స్ రెవెన్యూపై

# దృష్టి సారించండి

- సచివాలయంలో ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ సమావేశం
- సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- నాన్ టాక్స్ రెవెన్యూను పెంచడంపై ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు
- అసెట్స్ సబ్ కమిటీ భేటీలో భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం
- కేంద్ర నిధుల సాధనకూ ప్రాధాన్యత ఇవ్వాలన్న సూచనలు
- గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూ కొత్త పథకాల అమలు
- బడ్జెట్ నిధుల పంపిణీలో సమతుల్యత అవసరం



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 22:**నాన్ టాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు సీరియస్ గా దృష్టి సారించాలని ఇన్ ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమవేశం నిర్వహించారు. నాన్ టాక్స్ రెవెన్యూ తో పాటుగా కేంద్ర నిధులను కూడా సాధించుకోవలని చెప్పారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా 33,600 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని ఆయన చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు ఇస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా, మరికొన్ని శాఖలకు అతి తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్ ని అన్ని శాఖల, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచాలి. డిపార్ట్మెంట్ల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటిని ఒకే స్థాయిలోకి తీసుకురావాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులను అన్ని శాఖలు, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచబడాలి. అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పెండింగ్ లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాల ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రం అవసరాలను, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులను ఖర్చు చేయాలి. డిపార్ట్స్ ఖర్చులను కూడా రేషనలైజేషన్ చేసుకుని ప్రయారిటీల అధారంగా ముందుకు వెళ్లాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాకలు, డిపార్ట్ మెంట్లపై సీరియస్ గా దృష్టి సారించాలి. అవసరాల మేరకు ఖర్చును చేయాలని సూచించాను. స్టేట్ రియలిస్టిక్ గా, లాజికల్ గా ఖర్చులను చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రెవెన్యూను పెంచడం, నాన్ టాక్స్ రెవెన్యూపై అధికారులంతా సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. పబ్లిక్ ఇంట్రస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజా ప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పని చేయాలని అన్నారు. రేషనలైజేషన్ మేరకు పనులను పూర్తి చేయాలి. స్పిల్ ఓవర్ వర్క్స్ కూడా ప్యారిటీల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందకు వెళు తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఆర్మీ కాలేజిలో

# ఆగంతకుల కలకలం!

- హైదరాబాద్ ఆర్మీ కాలేజీలోకి నకిలీ ఐడీలతో నలుగురి చొరబాటు
- తాము ఎయిర్‌ఫోర్స్ అధికారులమని నమ్మించే విఫలయత్నం
- ఆర్మీ క్యాంటీన్‌లో ఉద్యోగాల పేరిట మోసమని పోలీసుల నిర్ధారణ
- ప్రధాన సూత్రధారి బీహార్‌కు చెందిన ఆశిష్ కుమార్
- ఉగ్రకోణం లేదని స్పష్టం చేసిన నార్త్ జోన్ డీసీపీ రష్మి
- నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ **22:**హైదరాబాద్‌లోని తిరుమలగిరి ఆర్మీ ఇంజనీరింగ్ కళాశాలలోకి నలుగురు వ్యక్తులు నకిలీ గుర్తింపు కార్డులతో అక్రమంగా ప్రవేశించడం కలకలం రేపింది. తాము ఎయిర్‌ఫోర్స్ అధికారులమని నమ్మబలికి, నకిలీ ఐడీ కార్డులు చూపించి లోనికి ప్రవేశించిన వీరిని ఆర్మీ సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ మీడియాకు వివరాలు వెల్లడించారు.

**డీసీపీ వెల్లడించిన వివరాలు**

తిరుమలగిరి ఆర్మీ కళాశాలలోకి నలుగురు వ్యక్తులు అక్రమంగా చొరబడిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. "నార్త్ జోన్ పరిధిలో అనేక మిలటరీ, ఆర్మీ ప్రాంతాలున్నాయి. ఇది దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశం కాబట్టి, మీడియా సంయమనం పాటించాలి" అని ఆమె కోరారు.ఈ కేసులో ఎలాంటి ఉగ్రవాద కోణం లేదని ఆమె స్పష్టం చేశారు. "ప్రధాన నిందితుడు ఆశిష్ కుమార్, బీహార్‌కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం హైదరాబాద్‌లో పనిచేస్తున్నాడు. ఇతను గతంలో క్యాంటీన్ నిర్వహించిన అనుభవం ఉంది. ఆర్మీ కళాశాల క్యాంటీన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి, తనతో పాటు వచ్చిన మిగతా ముగ్గురిని ఆశిష్ మోసం చేశాడు. వారి దగ్గర నుంచి కమీషన్ కూడా తీసుకున్నాడు" అని డీసీపీ వివరించారు. ఆర్మీ కళాశాల ప్రాంగణంలో ఈ నలుగురు ఫోటోలు తీస్తుండగా ఆర్మీ సిబ్బంది గమనించి పట్టుకున్నారని తెలిపారు. ఆశిష్ కుమార్‌పై గతంలో బీహార్‌లో కూడా ఇలాగే ఓ మిలటరీ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడిన కేసు నమోదైందని డీసీపీ రేష్మి వెల్లడించారు. "అన్ని కోణాల్లోనూ కేసును దర్యాప్తు చేస్తున్నాం. ఇలాంటి సున్నితమైన కేసుల దర్యాప్తులో మీడియా పోలీసులకు సహకరించాలి" అని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఈ ఘటనతో ఆర్మీ కళాశాల పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నకిలీ ఐడీ కార్డులు, ఇతర ఆధారాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

# నిజాంపేట్‌లో దొంగ నోట్ల కలకలం

**15లక్షల ఫేక్ కరెన్సీ దొంగ నోట్లు రెడ్ మి పోన్ 500 విలువ గల ఫేక్ నోట్లో స్వాధీనం**



**కుత్బుల్లాపూర్ - జూన్ 22: (నవభూమి ప్రతినిధి)**విశ్వ సనీయ సమాచారం తో ఎఫి కి చెందిన ప్రత్తిపాటి ప్రేమచందు ను నిజాంపేట్ లో అదుపులో కి తీసుకొన్న పోలీసులు.నకిలీ కరెన్సీ దొంగనోట్లను చలామణి చేయడానికి ప్రయత్నిస్తుండగా అరెస్ట్..అతని ద రెడిగ్గర నుండి 15 లక్షల పేక్ కరెన్సీ, రెడీమి ఫోన్ స్వాధీనం..అన్ని500 విలువకలిగిపేక్నోట్ల స్వాధీనం. .పోలీసుల విచారణలో పూణేకి కి చెందిన రాకేష్, ప్రేమ్ చందుకి పేక్ కరెన్సీ సరఫరా..కేసు నమోదు చేసి నిందితుని రిమాండు కు తరలించిన బాచుపల్లి పోలీసులు.

# బాలయ్య ఆసక్తికర వ్యాఖ్యలు..

## దామోదర రాజనరసింహ పేరుతో సినిమా 6




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి:**హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో బాలకృష్ణ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డబ్బు కోసం కాకుండా, వ్యక్తిగత నష్టం నుండి పుట్టిన ఆలోచనతోనే ఈ ఆస్పత్రిని ప్రారంభించామని ఆయన అన్నారు. త్వరలో అమరావతిలో 1000 పడకలతో క్యాన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని బాలయ్య తెలిపారు. తెలంగాణలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలుహైదరాబాద్ నగరంలో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి గురించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు కొత్తగా పరిచయం అక్కర్లేదు. నగరంలో ఉన్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఎంతో మందికి ప్రాణ దానం చేస్తుంది. క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న వారికి మెరుగైన చికిత్స అందించి.. వారికి నూతన జీవితాన్ని ప్రసాదిస్తుంది. ఈ ఆస్పత్రి స్థాపించి నేటికి 25 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈక్రమంలో ఆస్పత్రి 25వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ వివరాలు..బసవతారకం క్యాన్సర్

## జ్ఞానమాల సమర్పించిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి






**అల్వాల్ , నవ భూమి ప్రతినిధి, జూన్ 22 :** ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా చింతల్ బస్తీ, మల్కాజిగిరి.లో 24 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు వివేక్ వెంకటస్వామి జ్ఞానమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్, నర్సింగరావు, కుమారస్వామి, నర్సింగ్, ఇస్మాయిల్, మనోహర్, చిరంజీవి , రామరాజు,వెంకటేష్, జగ మహేష్, రామ్మోహన్,గణేష్, రాజు, నరీ, అర్జున్, చిట్టి, ప్రసాద్,మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి :**కురుమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు హామీ ఇచ్చారు.ఆదివారం చిలుక నగర్ డివిజన్ పరిధిలోని బీరప్ప గడ్డ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న భవన నిర్మాణం వద్ద జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని నిర్మాణానికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్,కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు గూడుల పోచమ్మలో బోనాల ఉత్సవాలు



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్22:**ఏడుగుడుల పోచమ్మ దేవాలయం, పటేల్ చమన్, నాంపల్లి లో రానున్న ఆశాడం బోనాల ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై ముఖ్య సమావేశని నిర్వహించారు.ఈ సమావేశాన్ని నాంపల్లి ఏడుగుడుల పోచమ్మ ఆలయ చెర్మన్ సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ అగర్వాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు..ఈ యొక్క సమావేశంలో హాజరైన దేవాలయ కమిటీ అధ్యక్షులు, మరియు కమిటీ సభ్యులు మారియు బస్తీ అధ్యక్షులు, బస్తీ కమిటి కార్యదర్శులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవ భూమి:**నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృష్ణ రెడ్డి నగర్ బంజారా కాలనీ) లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అలాగే కాలనీ లో పర్యటించారు నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూతన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్తి సోమయ్యను పరామర్శించిన సామ రాంమోహన్ రెడ్డి

### ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న టీపీసీసీ మీడియా చైర్మన్



**కూకట్‌పల్లి, జూన్ 22 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు చిరుమర్తి రాజు తండ్రి చిరుమర్తి సోమయ్య ఆరోగ్య పరిస్థితిని ఆదివారం టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్ సామ రాంమోహన్ రెడ్డి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా కూకట్‌పల్లి రాందేవ్ రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సోమయ్యను ఆయన ప్రత్యేకంగా పరామర్శించారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ లో సోమయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడిన రాంమోహన్ రెడ్డి చిరుమర్తి సోమయ్య త్వరగా కోలుకోవాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఆయనకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కోరానని చెప్పారు. అలాగే సోమయ్య ఆరోగ్యంపై వైద్యుల నుంచి పూర్తి నివేదిక తీసుకుని పరిస్థితిని పరిశీలించారు. మెరుగైన చికిత్సతో త్వరలోనే కోలుకుంటారని నమ్మకముందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎటువంటి సహాయం అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

### 16 ఏళ్ల లోపు చిన్నారుల కోసం

# ఉచిత వైద్య శిబిరం

- రాందేవ్ ఆసుపత్రి, ఆదరణ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణ
- పిల్లల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు డాక్టర్లచే సూచనలు





**కూకట్ పల్లి, జూన్ 22 (నవభూమి ప్రతినిధి):** ఒకటి నుండి 16 ఏళ్ల లోపు పిల్లల కోసం ఆదివారం రాందేవ్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదరణ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు తమ పిల్లలతో హాజరయ్యారు. శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. కమలాకర్, డా. లక్ష్మీ కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డా. యోబు మాట్లాడుతూ...చిన్నవయసులోనే పిల్లల్లో వ్యాధులను గుర్తించేందుకు ఉచిత స్క్రీనింగ్, కళ్ల పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించామన్నారు. పిల్లల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు డాక్టర్లచే సూచనలు ఇచ్చామని తెలిపారు. అనంతరం రాందేవ్ ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షుడు డా. అరగెల రఘునాథ్ బాబు ప్రశంసించారు.ఈ శిబిరంలో డా. మణికుమార్, డా. దయాకర్, డా. మణి, డా. ప్రశాంతి, డా. ప్రిన్సీ, కల్పన మంతెన, లీలా సృజన తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి భానువర కుమార్, ప్రధాన కార్యదర్శి పి. మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప సభకు బీజేపీ నాయకుల బస్సు యాత్ర

## ఈటలకు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి, జూన్ 22 (నవభూమి ప్రతినిధి):** సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్‌లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభ లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, యువమోర్చా, మహిళా మోర్చా, కుల సంఘాల ప్రతినిధులు బస్సుల్లో బయలు దేరి సభకు చేరుకున్నారు. సభలో భాగంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీగా ఏడాది పూర్తి చేసుకున్న ఈటెల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ క్షణం ప్రజా సంక్షేమమే పనిచేస్తా

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూన్ 22:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారుఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రతీ క్షణం ప్రజా సంక్షేమమే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఏ సమస్యలున్నా తనను కలవవచ్చని అన్నారు.

## హఠయోగ ఆశ్రమం ఆధ్వర్యంలో

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**నాగారం, జూన్ 22,(నవభూమి న్యూస్):**అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో యోగ వేడుకలను 21 శనివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, "నాకు ఇప్పుడు 72 ఏళ్ల వయసు ఉందని. నా ఆరోగ్య రహస్యం ప్రతి రోజూ యోగా చేయడమే," అని తెలిపారు. యోగా వల్ల శరీరం, మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి మాట్లాడుతూ, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, శ్వాసపై నియంత్రణ కలిగించే గొప్ప శాస్త్రమని వివరించారు. యోగాను ప్రతిరోజూ ఆచరించడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరిగి, ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని అన్నారు. రక్తపోటు మధుమేహం లాంటి దీర్ఘ కాలిక వ్యాధులను నయం చేయడంలో యోగ బ్రహ్మాస్త్రం లా పనిచేస్తుందని తెలిపారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ యోగ సాధన చేస్తూ ఆయురాగ్యాలతో ఆనందంగా జీవించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రజల్లో యోగ పై అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ యోగా ఆసనాలతో పాటు అందులోని మెళకువలను ఆసక్తిగా నేర్చుకుంటూ చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, జవహర్ నగర్ మాజీ మేయర్ లు దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, మేకల కావ్య, బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు వచన్ కుమార్, గోగుల సరిత, టీ పీ సీ సీ కార్యదర్శి గోగూరి దేవేందర్ రెడ్డి, జవహర్ నగర్ సీఐ సైదయ్య, అడ్మిన్ ఎస్ ఐ ఇద్రిస్ అలీ, మహిళా ఎస్ ఐ బీ మమత, జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, రాష్ట్ర బీసీ సంఘాల జే ఏ సీ చైర్మెన్ కుందారం గణేష్ చారి, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వివిధ పార్టీల అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులతో యువతి ఆత్మహత్య

## కేసు నమోదు చేసిన కెపిహెచ్బి పోలీసులు



**కూకట్‌పల్లి, జూన్ 22 (నవభూమి ప్రతినిధి):** పెండ్లిలో తక్కువ వరకట్నం తీసుకువచ్చిందనే కారణంతో భర్త, అత్తమామలు, బావమరదళ్ళు వేధించడంతో యువతిని మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న ఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి అత్తయ్యను, ఇతర కుటుంబసభ్యులను శనివారం రాత్రి కూకట్‌పల్లి పోలీసులు డౌరీ మరణం కేసులో పరిగణించి దర్యాప్తు ప్రారంభించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం, సాలె బంజర తండాకు చెందిన మాలోత్ భదరమ్మ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం...ఆమె మనవరాలు మాలోత్ పూజిత (19)కు ఈ ఏడాది ఏప్రిల్ 16న జాతోత్ శ్రీను అనే యువకుడితో వివాహం జరిగింది. పెళ్లికి 11 లక్షల రూపాయలు ఖర్చు చేసి 8 తులాల బంగారం, గృహోపకరణాలు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వివాహానంతరం జంట కేపీహెచ్‌బీ బస్‌స్టాప్ సమీపంలోని రోడ్ నెం.3, ఇఎస్‌డబ్ల్యూ 1140 ఇంట్లో నివసిస్తోంది. శ్రీను ఖజానా జ్యూవెల్లరీ షాప్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. ఐతే వివాహం తర్వాత కొద్దికాలానికే అత్త అచ్చమ్మ, మామ పూల్ సింగ్, బావ వీరన్న, మరదలు లలిత, బావమరిది భార్య జ్యోతి కలిసి మరో 10 లక్షల వరకట్నం కావాలని వేధించసాగారని పూజిత తన తాతమ్మ మాలోత్ భదరమ్మకు తెలిపింది. దీంతో భదరమ్మ ఈ ఏడాది పంట వచ్చిన తర్వాత ఇచ్చేస్తానని వారికి వాగ్దానం చేసినట్టు తెలిపింది. అయితే ఇటీవల పూజితను ఓ వ్యక్తి తమ్ముళ్లతో కలిసి థమ్స్ అప్ తాగుతున్న ఫోటోలు శ్రీనుకు పంపించాడని, ఆ ఫోటోలు చూపిస్తూ ఆమెను మానసికంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి తోడు ఇంట్లో కొనసాగుతున్న వేధింపులు తాళలేక శుక్రవారం రాత్రి పూజిత ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని పేర్కొన్నారు. పూజిత మరణానికి కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలంటూ భదరమ్మ కోరడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సిందూర్ దాడులతో భారత సైనికులు పాక్‌కు తగిన బుద్ధి చెప్పారు

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- ఆపరేషన్‌లో పాల్గొన్న సార్జెంట్ సుఖదేవ్ శరణ్‌కు ఘనసన్మానం
- 140 కోట్ల భారతీయుల తరఫున సైన్యంలో సేవలందించడం





**కూకట్‌పల్లి, జూన్ 22 (నవభూమి ప్రతినిధి):** ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనికులు చూపిన సాహసం పాక్‌ను తోకముడిచేలా చేసి, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు భారత వాయుసేన తగిన బుద్ధి చెప్పిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్, ఫిరోజ్‌గూడాలో భారత వాయుసేనలో సేవలందించిన సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్‌ను ఘనంగా సన్మానించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... రాపోలు శ్రీనివాస్ భాగ్య దంపతుల కుమారుడైన సుఖదేవ్ శరణ్ ఆపరేషన్ సిందూర్ యుద్ధంలో కీలక పాత్ర పోషించారన్నారు. 140 కోట్ల భారతీయుల తరఫున సైన్యంలో సేవలందించడం గర్వకారణం అని పేర్కొన్నారు. సైనికులు ప్రాణాలను పణంగా పెట్టి దేశ భద్రత కోసం పోరాడుతున్నారని, వారిని దేశం చిరకాలం గుర్తుంచుకుంటుందని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ కూడా రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాల కోసం మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. సిందూర్ సైనికులకు సెల్యూట్ అంటూ సైనికుల త్యాగాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పులి శ్రీకాంత్ పటేల్, శివ కుమార్ గౌడ్, మధు మోహన్, హేమంత్, జిల్లా శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, సోను, సత్తి గౌడ్, ప్రశాంత్, సత్య పాల్, తుకారం, రవి ముదిరాజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం





**కుత్బుల్లాపూర్ జూన్ 22బీ(నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ వైష్ణవి ఎంక్లేవ్ కాలనీ లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భక్తితో కొలిచిన భక్తులనుఅనుగ్రహించే దైవం రేణుక ఎల్లమ్మ తల్లి అని, అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రంగు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్ కుమార్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ






**కుత్బుల్లాపూర్ - జూన్ 22బీ(నవభూమి ప్రతినిధి)**శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణ రావు . ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, జూపల్లి సత్యనారాయణ,మంత్రిసత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఆర్థిక సాయం అందేలా చూస్తా

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్- జూన్ 22బీ(నవభూమి ప్రతినిధి)**ప్రజల సంక్షేమ నేత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.21,60,500/- విలువ గల 56 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు చింతల్ లోనిఎమ్మెల్యేకార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది: 125 డివిజన్ కు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు ?4,30,000 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయరామి రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, పరుష శ్రీనివాస్ యాదవ్, నవాబ్, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్ బైగ్, మూసాఖాన్, శివ నాయక్, ఖుర్షీదా బేగం లు పాల్గొనగా 127 డివిజన్ కు చెందిన 11 మంది లబ్ధిదారులకు సుమారు 4,51,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు కార్తీక్ గౌడ్, సుధాకర్, గౌస్, షకీల్, కరుణ పాల్గొనగా. 128 డివిజన్ కు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు సుమారు 2,89,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, ప్రభాకర్ గుప్త, శేఖర్ రావు, బసవరాజు లు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. 131 డివిజన్ కు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సుమారు 1,60,000 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, సురేందర్ రెడ్డి లు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అదేవిధంగా.132 డివిజన్ కు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సుమారు 1,67,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేయగా ఈ పంపిణీ కార్యక్రమంలో సంపత్ మాధవ్ రెడ్డి, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సంపత్ గౌడ్, యేసు, నదీమ్, విజయ్ హరీష్ లు పాల్గొనగా. నిజాంపేట, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన 17 మంది లబ్ధిదారులు సుమారు 6,62,000 వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఆర్థిక సాయం అందేలా చూస్తున్నాం. ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం తరపున ఈ సాయం ఎంతో అవసరమవుతుంది" అని వారు తెలిపారు.

# కొంపల్లి కిరాణా షాప్ ఓనర్‌కు తుపాకీ చూపి

## రూ.నాలుగు లక్షల నగదు దోపిడీ: కేసును ఛేదించిన పోలీసులు






**కుత్బుల్లాపూర్ - జూన్ 22బీ(నవభూమి ప్రతినిధి)**ఈనేల11 వ తేదీన కొంపల్లి మార్కెట్ లో రాత్రి షాప్ ను రాత్రి 10.30 సమయం లో మూస్తున్న సమయం లో దోపిడీ జరిగింది.. షాప్ యజమాని సాయిబాబా రోజు వచ్చే కలెక్షన్డబ్బులు.రోజుతీసికెళ్తున్నాడని గ్రహించిన దుండగులు పథకం ప్రకారం దోపిడీ చేయాలని పథకం వేశారు.. జల్సాలకు అలవాటుపడ్డ ఈ యువకులు ఈజీ గా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యం తో దోపిడీకి ముందు రెక్కి నిర్వహించారు.. రాత్రి సమయం లో 4 గురు నిందితులు బైక్స్ పై వచ్చి కిరాణాషాప్ ఓనర్ పై తుపాకీ గురుపెట్టి చేతి లో నుండి క్యాష్ బ్యాగ్ను లాక్కున్నాడు.. అదే సమయంలో షాప్ లో పని చేస్తున్న కుర్రాడు అడ్డగించాడు.. ఆ కుర్రాడిని తోసివేసిన దుండగుడు మిగతా వారి తో కలసిపారిపోయాడు.. షాప్ ఓనర్ సాయిబాబా పోలీసులకు పిర్యాదు చేసాడు.. కేసు నమోదు చేసుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సిసి కెమెరాల ఆధారంగా రాజస్థాన్ కు చెందినముఠా గా గుర్తించి 4 గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..

పోలీసులు విచారణలో రాజస్థాన్ కు చెందిన మహేందర్ ఖాన్, రుస్తుంఖాన్, రాహుల్ ఖాన్, దీపక్ అశోక్ పవార్లను అరెస్టు చేసారు..నిందితులు కిరాణా షాప్ లకు మాల్ సప్లై చేసే వారి దగ్గర పని చేస్తున్నట్లు గా గుర్తించారు.. పథకం ప్రకారం దోపిడీకి స్కెచ్ వేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరి పై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు పేట్ బషీరాబాద్ ఎసిపి బాల గంగి రెడ్డి తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - జూన్ 22బీ(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దర్శనంలో భాగంగా దేవస్థానం ఆవరణలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వేముల సాయికుమార్ రెడ్డి కి 60,000/-, కర్ణాక మని కి 34,000/-, లలిత భాటి కు 44,000/-, సుభాద్రకు 60,000/-, ముత్యాపాగ కవితకు 40,000/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు...అనంతరం నియోజకవర్గం ప్రజల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా నిలుస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అభివృద్ధి జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో సిఎంఆర్ఆఫ్ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# బాలయ్య ఆసక్తికర వ్యాఖ్యలు..

(1వపేజీ తరువాయి)ఆస్పత్రి ప్రారంభించి పాతిక సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ క్రమంలో ఆదివారం నాడు హైదరాబాద్‌లో ఆస్పత్రి 25వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఛైర్మన్ బాలకృష్ణతో పాటుగా.. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనో.. లేక భారీగా లాభాలు ఆర్జించాలనే ఆశతోనో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించలేదని బాలకృష్ణ చెప్పుకొచ్చారు. తమకు కలిగిన వ్యక్తిగత నష్టం నుంచి పుట్టిన ఆలోచనల్లో నుంచే బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పుట్టుకొచ్చిందని చెప్పుకొచ్చారు. తమ తల్లి క్యాన్సర్‌తో మరణించడం వల్ల.. అందరికీ క్యాన్సర్ చికిత్స అందించాలని ఉద్దేశంతో.. తమ తండ్రి ఎన్టీఆర్ ఈ క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించారు అని బాలయ్య గుర్తు చేసుకున్నారు.ప్రారంభంలో ఈ ఆస్పత్రి కేవలం 110 పడకలతో మొదలై.. నేడు దేశంలోనే అత్యున్నత ఆస్పత్రుల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకుందని బాలకృష్ణ తెలిపారు. త్వరలోనే 1000 పడకలతో అమరావతిలోనూ క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. తమకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తోన్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు, సీఎంలకు బాలయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బాలయ్య.. తనకు దామోదర రాజ నరసింహ పేరుతో ఒక సినిమా చేయాలని ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# సీతారామచంద్రుల ఆలయం వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి





మేడ్చల్- జూన్ 22:(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం గ్రామంలోని శ్రీ హనుమాన్ సమేత సీతారామచంద్రుల ఆలయ 4వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కల్యాణ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలునిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ యాదవ్, రాజమల్లారెడ్డి,సుదర్శన్, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి



మేడ్చల్ - జూన్ 22:(నవ భూమి ప్రతినిధి) నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి 10 వ మహొత్సవం కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వజ్రెష్ యాదవ్ గారితో పాటు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు చీరాల నరసింహ,రసాల వెంకటేష్ యాదవ్, ధనగాళ్ల యాదగిరి, రాపోలుఉపేందర్, పుల్లకండ్ల జంగారెడ్డి,రాపోలు శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగ మైనారిటీలకు రాజ్యం రక్షణ





మేడ్చల్ -జూన్ 22బీ(నవభూమి ప్రతినిధి )బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యంగం వల్లే భారత దేశంలో మైనారిటీలకు రాజ్యం రక్షణ కవచంగా ఉంది, మైనారిటీ హక్కుల ప్రదాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ - ఎమ్ ఎ ఖయూమ్మాజీ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్, మేడ్చల్ నియోజకవర్గంప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 219వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా ఎమ్ ఎ ఖయూమ్ (మాజీ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్, మేడ్చల్ నియోజకవర్గం) విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఎమ్ ఎ ఖయూమ్ గారు మాట్లాడుతూ ముస్లింలు ముందు నుండి డా బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి అండగా ఉన్నాం, ఇప్పుడు అంబేద్కర్ గారి ఉద్యమానికి కూడా ముందుకు తీసుకువెళ్లడానికి కూడా ముందు ఉంటాం అలీ తెలియజేస్తున్నాం. “ఒక ప్రజాస్వామ్యం నిజంగా ఎంత బలంగా ఉందో, అది మైనారిటీలు ఎంతగా రక్షణ పొందుతున్నారో బట్టి తెలుసుకోవచ్చు. గౌరవం, సమానత్వం, రాజ్యాంగ రక్షణ లేకుండా స్వాతంత్ర్యం లాభం లేదు.” అని అంబేద్కర్ గారి మాటలు గుర్తుచేశారు. “ మైనారిటీలు హక్కులు కాపాడడమే నిజమైన ప్రజాస్వామ్యం. ఇది రాజ్యాంగ ధర్మం, దేశ నిర్మాణానికి ఆధారం.”ఈరోజు భారత దేశ ప్రజలు అందరూ సుఖ శాంతులతో ఉన్నారు అంటే డా.బాబాసాహెబ్ అంబెద్కర్ అందించిన భారత రాజ్యాంగం వల్లే అని తెలియజేసారు. ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూస్తుంది అంటే భారత దేశం యొక్క ప్రజాస్వామిక విలువలవల్లే ఆ ప్రజాస్వామిక విలువలు అందించింది భారత రాజ్యాంగం అని తెలియజేసారు. ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు. జై భీమ్ జై మీం అని నినాదించారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సభ్యుల కృషిని గుర్తిస్తూ, అందరికి శాలువా కప్పి సత్కరించడం జరిగింది.ఈరోజు రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 151 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఎమ్ ఎ ఖయూమ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి సాహు మహారాజ్ గారి జీవిత చరిత్రని తెలుసుకోవటం జరిగింది. సాహూ మహారాజ్ జూన్ 26 వ తేదీన 1874 న ఘాట్గే కుటుంబంలో జన్మించాడు. సాహూ మహారాజ్ అసలు పేరు యశ్వంత్ రావు ఘాట్గే. సాహూ తల్లిదండ్రులు రాధాబాయి-జయసింగ్ ఆబాసాహెబ్ ఘాట్గేలు. సాహూ తండ్రి జయసింగ్ ఆబాసాహెబ్ ఘాట్గే కాగల్ సంస్థానానికి అధిపతి. సాహూ తల్లి రాధాబాయి ముధోల్ మహారాజ్ తనయ. 1894 నుండి 1922 వరకు ఛత్రపతి సాహూ కొల్హాపూర్ సింహాసనాన్ని 28 సంవత్సరాలు పరిపాలించారు. అతను విద్యావంతులైన విద్యార్థులకు తగిన ఉపాధిని కూడా కల్పించాడు, చరిత్రలో మొట్టమొదటి ధృవీకృత చర్య (బలహీన వర్గాలకు 50% రిజర్వేషన్) కార్యక్రమాలను సృష్టించాడు, ఉపాధి కల్పించడానికి 1906 లో సాహూ ఛత్రపతి వీవింగ్ మరియు స్పిన్నింగ్ మిల్లును ప్రారంభించాడు, వివిధ జాతులు మరియు మతాల కోసం అతను హాస్టళ్లను స్థాపించాడు, వెనుకబడిన కులాల నుండి పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం షాహు అనేక స్కాలర్షిప్లను ప్రవేశపెట్టాడు, తన రాష్ట్రంలో అందరికీ తప్పనిసరి ఉచిత ప్రాథమిక విద్యను ప్రారంభించాడు, జ్యోతిబా ఫులే రచనల ద్వారా షాహు ప్రభావితమయ్యాడు మరియు ఫులే చేత ఏర్పడిన సత్య షోధక్ సమాజ్ ను దీర్ఘకాలంగా పోషించాడు, అంటరాని కులాల కోసం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ల వ్యవస్థను ప్రవేశపెట్టాడు (బహుశా మొదటిది) అందుకే అతని భారతదేశ రిజర్వేషన్లు పితామహుడు కీర్తించారు, అతను కులాంతర వివాహం చట్టబద్ధం చేశాడు మరియు మహిళలకు విద్యను అందించడానికి పాఠశాలలను స్థాపించాడు, మహిళల విద్య అనే అంశంపై కూడా గట్టిగా మాట్లాడాడు,1917 లో వితంతు పునర్వివాహాన్ని చట్టబద్ధం చేశాడు మరియు బాల్యవివాహాలను ఆపే ప్రయత్నాలు చేశాడు, వ్యాయామశాలలు మరియు కుస్తీ పిచ్లను ఏర్పాటు చేశాడు, యువతలో ఆరోగ్య స్పృహ యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపాడు. యువకుడైన అంబేద్కర్ యొక్క గొప్ప తెలివితేటలు మరియు అంటరానితనం గురించి అతని విప్లవాత్మక ఆలోచనలతో మహారాజు బాగా ఆకట్టుకున్నాడు. 1920 మార్చి 21%-%22 మధ్య కాలంలో అంటరానివారి శ్రేయస్సు కోసం వారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు మరియు సమాజంలోని వేరుచేయబడిన విభాగాల మెరుగుదల కోసం పనిచేసే నాయకుడు అంబేద్కర్ అని షాహు అంబేద్కర్ను చైర్మన్గా చేశారు. అతను అంబేద్కర్కు 2,500 రూపాయలు, 1921 జనవరి 31 న తన వార్తాపత్రిక ‘మూక్నాయక్’ నుప్రారంభించినప్పుడు సహకారం అందించారు. సాహూ మహారాజ్ 1922 మే 6 న ముంబైలో నిర్యాణం చెందారు అని వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునాహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్. రోజు సూక్తి చెప్పారు లలిత్: మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ గారి మాటలు గుర్తుచేశారు.ఈ.కార్యక్రమం లో మేకల దాసు(అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం), కడుపోల మల్లేష్(మాజీ కౌన్సెలర్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), కట్కూరి నర్సింగ్ రావు, సలీమ్ పాషా, మీసాల రాజేష్ కుమార్, కఫీయుద్దీన్, ఎం ఏ ఖలీల్, ఎం డీ అక్బర్ పాషా, అక్బర్, ఫరూక్, నయీముద్దీన్, పాషా భాయ్, జబ్బార్, మాసూమ్, ఫాసి, రఫీ, విజయ్, కడుపోల రాజు, బోడు నర్సింగ్ రావు, ఈ జగదీష్, కృష్ణంరాజు, ఎస్ వినోద్ కుమార్, సి.నిఖిల్, ఇ విష్ణు, జె అఖిల్, బి వివేక్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

■ ప్రమాణస్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే

■భవనం అదనపు అంతస్తు నిర్మాణానికి హామీ ఇచ్చిన లక్ష్మారెడ్డి





ఉప్పల్, నవభూమి, జూన్ 22: నూతనంగా ఏర్పాటైన చిల్కానగర్ మాల సంక్షేమ సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ ప్రతినిధులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించి పదవి బాధ్యత శు భాకాంక్షలు తెలిపారు. సంఘ సభ్యుల చిరకాలిక కోరిక అయిన భవనం అదనపు అంతస్తుల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. భవనాన్ని పూర్తిగా పరిశీలించి నిర్మాణానికి హామీ ఇచ్చిన లక్ష్మారెడ్డి. పాత భవనం నిర్మించిన దివంగత మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాస శేఖర్, మంచినీళ్ళ శ్రీనివాస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సలహాదారులు కొండ్ర రాములు, కొంగర రామచం ద్రం, పోడిశెట్టి కృష్ణ, పడిగాం రామ్ నరసయ్య, దేవుళ్ళ పురుషోత్తం, అల్లిబిల్లి మహేందర్, ఆంజనేయులు, మన్నెపు శ్రీనివాస్ రావు, రావుల శ్రీనివాస్, మాస దామోదర్, మామిడి పోచయ్య, అనుముల వీర, అట్లూరి తామస్, జోరుక సుదర్శన్, మేకల అనిల్, ఆశయ్య, రామకృష్ణ, మాస రికేష్, మంచినీళ్ల ప్రశాంత్, రాజశేఖర్, బిక్షపతి, నీలం భాస్కర్, బండారు పవన్ టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మేడ్చల్ ఇన్ చార్జి తోటకూర వజ్రయాదవ్



**మేడ్చల్- జూన్ 22:(నవభూమి ప్రతినిధి)**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ రెడ్డి కాలనీ లో 16 లక్షలు సిసి రోడ్ల శంకుస్థాపన 16 డివిజన్ లో 75 లక్షల ప్రభుత్వ నిధులతో జరుగుతున్న స్ట్రాం డ్రైనేజీ పనులను సందర్శించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,15 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గం, 16 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూన్ 22:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో సీసీ రోడ్లు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్లు మంజూరు చేయించి ఈరోజు కాలనీలలో పలు సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన నియోజక వర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి గారు మరియు ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలన్ జీవన్ రెడ్డి,టేకుల ప్రవీణ్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి,పంగా శ్రీనివాసరావు, శ్రీశైలం యాదవ్,కొలన్ లక్ష్మారెడ్డి, మామిళ్ళపల్లి శ్రీనివాసరావు,రామచంద్రనాయక్, ప్రభాకర్ రెడ్డి, మల్లేశ్వరరావు,ప్రేమ్ కుమార్,బిక్కన్ షా, శ్రీనివాసరాజు (మీసాల రాజు), సత్తిరెడ్డి, మొరంపూడి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, హరిబాబు, రఘు, రమా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, నవభూమి, జూన్ 22:** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ( గతంలో ఎస్ డి ఎల్ సి ఈ ) లో 2025-2026 డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బిఏ, బీకాం జనరల్, కంప్యూటర్స్, బి బి ఏ, బి ఎస్ సి మ్యాథ్స్, లైబ్రరీ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పీజీ కోర్సుల్లో ఎంఏ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సంస్కృతం, ఎకనామిక్స్, సోషియాలజీ, హిస్టరీ, రూరల్ డెవలప్మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, సోషల్ వర్క్, ఎం కామ్, ఎమ్మెస్సీ మాథ్స్, సైకాలజీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎంసీఏ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ తోపాటు, డిప్లమా, సర్టిఫికెట్, ఓరియంటేషన్ మొత్తం 43 రకాల కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# రూ.45 కోట్లతో శ్రీదేవి టాకీస్ రోడ్డు విస్తరణ

- ◆ 25న మంత్రి శ్రీధర్ బాబుచే శంకుస్థాపన
- ◆ ఏర్పాట్లను పరిశీలించిన పిఏసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 22:** చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్-అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. రూ.45 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే రోడ్డుకు 25వ తేదీన ఉదయం 10.00 గంటలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిఏసి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కార్యక్రమం ఏర్పాట్లను సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డితో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి రాజేందర్ రెడ్డి నగర్ వరకు రూ.45

# భవనం నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి




**కుత్బుల్లాపూర్ - జూన్ 22:(నవభూమి ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావు అధ్యక్షతన పొట్లూరి నాగేశ్వరరావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయం షాపూర్ నగర్ నందు జరపడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర ఎఐటియుసి అధ్యక్షులు యూసఫ్ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సంక్షేమమును దృష్టిలోకి పెట్టుకొని కార్మికసంఘాలతో కూడిన అడ్వైసరి బోర్డును ఏర్పాటుచేయాలని , సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు అందిస్తున్న ప్రయోజనాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టడానికి దొడ్డిదారిన ప్రయత్నిస్తున్నది అని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలలోని కొన్ని చట్టాలను తీసివేసి నాలుగు కోడ్స్ ముందుకు తీసుకు రావాలని ప్రయత్నిస్తున్నది అని పెద్దయెత్తున కార్మిక వర్గం తిప్పికొట్టాల్సిన అవసరం ఉన్నదని పిలుపునివ్వడం జరిగింది రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణకుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్నిమండలములలో నిర్మాణ కార్మికులు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలకు ఆర్థికంగా మరియు నిధి వసూలు కార్యక్రమం చేపట్టి మన వంతుగా బాధ్యత నిర్వహించాలని ఏఐటీయూసీ యూనియన్ నుండి ఎప్పటికప్పుడు భవన నిర్మాణ కార్మికుల ఏ విధమైన పెండింగ్లో ఉన్న సమస్యలను డి సి ఎల్ గారి దృష్టికి తీసుకుపోదామని తెలుపడం జరిగింది మేడ్చల్ జిల్లా భవననిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి పరమేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షులు స్వామి , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాయిలు , కౌన్సిల్ మెంబర్స్ దావీద్, ముసలయ్య, యాదగిరి, కృపాకర్, నగేష్, శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది

# రూ.500 కోట్లు ఛీటింగ్

- ■ వందలాది మందిని మోసం చేసిన ఏవీ ఇన్ఫ్రా!..
- ■ పెట్టుబడిపై 50 శాతం లాభాలిస్తామంటూ ఎర
- ■ గడువు దాటినా డబ్బులు తిరిగివ్వని నిర్వాహకులు
- ■ సైబరాబాద్ పోలీసులకు బాధితుల ఫిర్యాదు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తమ సంస్థలో పెట్టుబడులు పెడితే అతితక్కువ సమయంలోనే అత్యధిక లాభాలు ఇస్తామన్నారు. వందలాది మంది నుంచి దాదాపు రూ.500 కోట్లు వసూలు చేశారు. తీరా చెప్పిన సమయం వచ్చాక డబ్బులు తిరిగివ్వకుండా పరారయ్యారు. బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించడంతో ఈ భారీ రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. కావూరిహిల్స్ ఎస్వీ చాంబర్స్‌లో ఏవీ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పేరిట గోగుల లక్ష్మీ విజయ్‌కుమార్, గోగుల అన్నపూర్ణ అనే వ్యక్తులు ఈ మోసానికి పాల్పడ్డారు. మే 28నే కొంతమంది బాధితులు ఫిర్యాదు చేయడంతో సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో ఒక్కొక్కరుగా బయటకు వచ్చిన బాధితులు శనివారం ఈవోడబ్ల్యూ పోలీసులను ఆశ్రయించి ఏవీ ఇన్ఫ్రా మోసాలను వివరించారు. భూపతి ప్రదీప్ అనే బాధితుడి ఫిర్యాదు, పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం.. గోగుల లక్ష్మీ విజయ్‌కుమార్, గోగుల అన్నపూర్ణ ఏవీ ఇన్ఫ్రా డైరెక్టర్‌లుగా వ్యవహరిస్తూ.. నగరంలోని పలు ప్రాంతాల్లో తమకు వెంచర్లు ఉన్నాయని చెప్పి ఏజెంట్లు, టెలికాలర్లను నియమించుకున్నారు. మూడు రకాల స్కీముల ద్వారా పెట్టుబడిదారులను ఆకర్షించారు. మొదటి స్కీంలో.. తమ సంస్థలో రూ.10 లక్షల పెట్టుబడి పెడితే.. ఏడాదిలో 50 శాతం లాభంతో కలిపి రూ.15 లక్షలు చెల్లిస్తామన్నారు. రెండో స్కీమ్ కింద.. పెట్టుబడికి బదులుగా భూమి ఇస్తామని, ఆ భూమిని తిరిగి తామే కొనుగోలు చేసి పెట్టిన పెట్టుబడికి 50 శాతం లాభం కలిపి ఇస్తామని చెప్పారు. దీనికి బై బ్యాక్ స్కీమ్ అనే పేరు పెట్టారు. ఇక మూడో స్కీమ్ కింద.. ప్రీ లాంచ్ ఆఫర్‌లో తక్కువ ధరకే అద్భుతమైన సొంత ఇంటిని సమకూర్చి ఓ ఇంటివారిని చేస్తామని ప్రకటించారు. 2022 ఫిబ్రవరిలో ఏవీ ఇన్ఫ్రా ప్రతినిధులు.. నగరంలోని వనస్థలిపురంనకు చెందిన ఐటీ ఉద్యోగి భూపతి ప్రదీప్ ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెల్లడైంది.

ఫోన్ ద్వారా సంప్రదించారు. అనంతరం తమ కార్యాలయానికి పిలిపించి మూడు స్కీములను వివరించారు. తమకు నారాయణఖేడ్, యాదగిరిగుట్ట, బుదేరాలో రియల్ ఎస్టేట్ వెంచర్‌లు ఉన్నట్లు నమ్మబలికారు. అన్నీ విన్న ప్రదీప్.. మూడో స్కీమైన ప్రీ లాంచ్ ఆఫర్‌పై ఆసక్తి చూపించారు. దీంతో ఆయనను ఏవీ ఇన్ఫ్రా ప్రతినిధులు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం కొండాపూర్ గ్రామానికి తీసుకెళ్లారు. అక్కడ ఒకటిన్నర ఎకరాల స్థలాన్ని చూపించి.. ఇక్కడే ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. రెండేళ్లలో ఇళ్లను కట్టి అప్పగిస్తామని చెప్పి సంస్థ డైరెక్టర్‌లు అగ్రిమెంట్ చేసి ఇచ్చారు. దీంతో ప్రదీప్ రూ.19.45 లక్షలు చెల్లించారు. అయితే గడువు ముగిసినా భవన నిర్మాణం పూర్తికాకపోవడంపై ప్రదీప్ ప్రశ్నించగా.. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఎంతకీ నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో అనుమానం వచ్చిన బాధితుడు వివరాలు ఆరా తీశారు. దాంతో సంస్థ యజమాని అసలు స్థలమే కొనుగోలు చేయలేదని, కేవలం స్కీములు మాత్రమే పెట్టి.. పలువురిని మోసం చేసి డబ్బులు దోచేసినట్లు గుర్తించారు. ఇలా తనతో పాటు.. 17 మంది బాధితులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి నుంచి రూ.2.46 కోట్లు వసూలు చేసినట్లు ఫిర్యాదు రావడంతో సైబరాబాద్ ఈవోడబ్ల్యూ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఏవీ ఇన్ఫ్రా సంస్థ వందలాది మందిని మోసం చేసినట్లు దర్యాప్తులో ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. దాదాపు రూ. 400-500 కోట్ల వరకు మోసం జరిగి ఉండొచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు.